జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 14 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కు బీపీ మండల్ అవార్డు





# చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం



**ముఖ్యఅతిథి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నిలకంటి సత్యం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**

చండూరు ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): చండూరు వ్యవసాయ మార్కెట్లో నూతన కమిటీ అభినందనలు తెలియపరుస్తూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో ఆరు నెలలు ఆలోచించవలసి వచ్చింది. చాలామంది పదవి ఆశించి నాపై అలిగిన వారు ఉన్నారు 1999 నుండి కోమటిరెడ్డి బ్రదర్స్ వెన్నటి ఉన్నాడు దోటి నారాయణ నన్ను నమ్ముకున్న నాయకులకు అన్యాయం జరగకుండా చూస్తాను కొన్ని సందర్భంలో అందరినీ సంతూర్త పరచలేం అర్థం చేసుకోవాలి అంటూ దేశానికి అన్నం పెట్టేది రైతే నేను ఓడిన గెలిచిన మునుగోడు కోసమే పదవి ఈ పదవి మీరు ఇచ్చింది మీకోసమే 24 గంటలు పని చేస్తాను పార్లమెంటు సభ్యులుగా గెలిపించడానికి చాలా కష్టపడి అధిక మెజార్టీతో గెలిచిన ఘనత మనది . తలకిందులుగా తపస్సు చేసిన మునుగోడులో ఎమ్మెల్యేగా కూసుకుంట్ల గెలవడు డీజిల్

## అనుమానస్పద మృతుల కేసు మిస్టరీ లో
# కీలక ఆధారం సేకరించిన పోలీసులు

### మృతురాలు రాజీ రాసిన సూసైడ్ చీటి స్వాదీనం

### అన్నికోణాలలో దర్యాప్తు చేస్తున్నాం -వన్ టౌన్ సి ఐ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం వెలుగు చూసిన అనుమానాస్పద మృతి కేసులో కీలక ఆధారం లభించినట్లు విశ్వసనీయ సమాచారం. మృతురాలు గుర్రం రాజేశ్వరి రాసినదిగా సూసైడ్ చీటి గదిలో లభించినట్లు తెలిసింది. హౌసింగ్ బోర్డ్ కాలనీలో అద్దె ఇంటిలో నివాసముం డే గుర్రం సీతారామిరెడ్డి భార్య రాజేశ్వరి(రాజీ) శనివారం



# ధాన్యం కొనమంటే.... దాడి చేశారు...!

**- న్యాయం చేయాలంటూ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):** ధాన్యం కొనుగోలు చేయాలంటూ మిల్లుకి వెళ్తే... మిల్లు యాజమాన్యం దౌర్జన్యం చేసి దాడి చేశారని, సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు రైతులపైనే దాడి చేయడంతో శివనేని నాగరాజు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో ఉండే పరిస్థితి ఉందని దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితుడు నాగరాజు భార్య లావణ్య, సోదరుడు సైదులు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం భాదలాపురం శివారులోని సూర్య తేజ రైస్ మిల్లు లో తమ బంధువుల ధాన్యం విక్రయించేందుకు శనివారం

## షారాజీపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ



**ఆలేరు, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):**ఆలేరు మండలంలోని శరాజిపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 1984-85 సంవత్సరపు పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. శారద పేట గ్రామంలోని భువన సూర్య వెంచర్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందంగా పాల్గొన్నారు.అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, విద్యార్థులు గురువులతో కలిసి సంక్షిప్త భోజనంలో పాల్గొన్నారు. అనంతరం గురువులను శాలువాతో ఘనంగా సన్మానించి, షీల్డ్‌లను బహుకరించారు.ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు ఆరగోపాల్, ఇలాకాంతం, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు రచ్చ రామ నరసయ్య, మహేష్, మధుసూదన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అంజయ్య, మల్లేశం, శ్రీనివాస్, మల్లేష్, విద్యాసాగర్, మల్లయ్య, వెంకటేష్, లక్ష్మీనరసింహారెడ్డి, మధుసూదన్, శోభన్ బాబు, రామ్ నర్సయ్య, బాలరాజు, కృష్ణారెడ్డి, చంద్రమౌళి, రామ్ నర్సయ్య, రవీందర్ రెడ్డి, యాకోబ్, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005 ۔ 2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ యొక్క విలువైన సమయాన్ని కేటాయించి 20 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో చేసిన అల్లరి, గడిపిన మధుర స్మృతులను ఒక్కొక్క విద్యార్థులు వేదికపై గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు వారి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలలో కొనసాగాలని ఆకాంక్షించారు. 20 ఏళ్ల క్రింద చదువుకున్న విద్యార్థులు మరియు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సమాచారం ఇచ్చి ఒకే వేదికపై కలపడం ఆషామాసి విషయం కాదని ఆయన గుర్తు చేశారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహించారని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఎవరికి ఎవరు పక్కన ఉన్న మొబైల్ ఫోన్ చూసుకుంటూ పలకరించని పట్టించుకోని పరిస్థితులలో కూడా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడాన్ని పూర్వ విద్యార్థులను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాల, శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారావు, రామానుజాచార్యులు, అనిల్ కుమార్, రాయపాటి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అంజమ్మ, సురేష్, విద్యార్థులు భాస్కర్, రవి, నాగార్జున, రామలింగయ్య, రమేష్, అంజి, ఫకీర, సర్మన్, శ్రీను నాయక్, కొండల్, నాగరాజు, ఆంజనేయులు, వినోద్, అనూష, సుధారాణి, శ్యామల, రాజ్యలక్ష్మి, కళ్యాణి, కవిత, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్‌ను కలిసిన రిపోర్టర్ సాగర్

### - వెన్నెల గద్దర్ తో సాగర్



**ఆలేరు, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన రిపోర్టర్ దూడల సాగర్ ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం కలల నివాసంగా నిలుస్తూ, అనేక కళాకారులను రూపొందించిన ప్రాంతంగా పేరొందిందని సాగర్ పేర్కొన్నారు. ప్రత్యేకించి స్థానిక కళాకారులు, గాయకులు, రచయితలకు ప్రభుత్వపరంగా తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాలని డాక్టర్ వెన్నెల గద్దర్‌కు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సాంస్కృతిక రంగం అభివృద్ధిలో అలాంటి ప్రతిభావంతుల పాత్ర మరువలేనిదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా వారికి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య ప్రమాణ స్వీకారం

**- మార్కెట్ కమిటీ రైతులకు అండగా నిలవాలి.**

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**చౌటుప్పల్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )** మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు అండగా నిలవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డి, పలువురు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాభువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. అంతకుముందు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మహేందర్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల తోపాటు సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు. రైతులకు సేవ చేసే భాగ్యం నూతన కార్యవర్గ సభ్యులకు దక్కిందని కార్యవర్గ సభ్యులు బాధ్యత అధికంగా పనిచేయాలని సూచించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పంట కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాల కల్పనకు మార్కెట్ కమిటీ ఆదాయ పెంపుకు డైరెక్టర్లు, రైతుల సహకారంతో కృషి చేస్తానన్నారు. తనను మార్కెట్ కమిటీ చైర్మన్ చేసిన ఎమ్మెల్యే మ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పబ్బు రాజు గౌడ్, చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, తాడూరు వెంకట్ రెడ్డి, బోయ దేవేందర్, సూర్వి నరసింహ గౌడ్,తిరుపతి రవీందర్, కొయ్యాడ సైదులు గౌడ్,బక్క శ్రీనాథ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్,గుర్రం కొండయ్య, అర్ధ వెంకటరెడ్డి,ఉదరి నరసింహ,ప్రదీప్ జి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పెనుయేలు చర్చీలో ఘనంగా మట్టలాధివారం కార్యక్రమం



**మునగాల, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):-** ప్రపంచ క్రైస్తవులు ఆదివారం జరుపుకున్న మట్టలాదివారం కార్యక్రమం మండల పరిధిలోని బరాఖత్ గూడెం పెనుయేలు వర్షిప్ సెంటర్ లో ఘనంగా జరిగింది. తొలుత పెనుయేలు సంఘస్థులు స్తోత్రగీతాలు ఆలాపన చేశారు. తదనంతరం మట్టలాదివారపు సందేశాన్ని పాస్టర్ జె జె సామ్యూల్ సన్ అందించారు. ఈ సందర్భంగా పెనుయేలు సంఘస్తులు వీదివీదిన తిరుగుతూ హొసన్నా జయమే, ఏసన్నా జయమే అనే నినాదాలు చేస్తూ ఏసుక్రీస్తును ఘనంగా కొనియాడారు. అంతేగాక "గాడిద పిల్లపై యేసుక్రీస్తు" అనే నాటికను ఘనంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు భాగ్యమ్మ, మాధవి, సువార్తమ్మ, అభిలాష్, ప్రేమ్, మాణిక్యమ్మ, కరుణ, పరిమళ, కృపమ్మ, వెంకటమ్మ, కవిత, నరేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గంగదారి సుధీర్ కుమార్‌కు జాతీయ సేవా రత్న పురస్కారం

### - సేవ రత్న పురస్కారం అందుకుంటున్న సుధీర్ కుమార్

**ఆలేరు, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్‌కు ప్రతిష్టాత్మక జాతీయ సేవా రత్న పురస్కారం లభించింది. సామాజిక రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారుతెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు నిర్వహించిన జాతీయ సేవా రత్న అవార్డు %-% 2025 కార్యక్రమంలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఆదివారం హైదరాబాదులోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన జాతీయస్థాయి అవార్డు ప్రధానోత్సవంలో తెలంగాణ శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ గారి చేతుల మీదుగా గంగదారి సుధీర్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్. శ్రీనివాస రాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, అనుపమ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ పురస్కారంతో ఆయన సామాజిక సేవలకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించడం విశేషం.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక తాపీ మేస్త్రీలకే అవకాశం కల్పించాలి: ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు డిమాండ్

**- మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు**

**ఆలేరు, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక తాపీ మేస్త్రీలకే అవకాశం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆలేరు పట్టణంలోపార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల మండలస్థాయి సమావేశం విరబోయిన స్వామి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక తాపీ మేస్త్రీలకే ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, భవన నిర్మాణ కార్మికులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ పథకం కింద నెలకు రూ.2500 అందించాలని కోరారు.1996లో ప్రవేశపెట్టిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకున్న కార్మికులకు క్లెయిమ్స్ అందడంలో ఉన్న జాప్యం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త తంబు విధానం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని గోరేటి రాములు తెలిపారు. ఈ తంబు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కార్మికుల బెనిఫిట్స్ కోసం వారు లేబర్ ఆఫీసుల చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 15న




మోటకొండూరు మండల కేంద్రంలో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సీపీఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు పొన్నబోయిన రవి, గిరబోయిన స్వామి, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు, మోతే భవాని, సంధ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కు బీపీ మండల్ అవార్డు



**మునగాల ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):-** యాదవ రాజ్యాధికార సాధన సమితి బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులోసురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం లో జరిగిన బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందెశ్వర్ మండల్ ప్రసాద్ (బీపీ మండల్) అవార్డులను సామాజిక సేవ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తించి రాష్ట్రస్థాయిలో అవార్డులను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అవార్డు గ్రహీత బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ను సన్మా నించి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల వారికి బీపీ మండల్ ఎంతో సేవ చేశారని వారికి గుర్తింపుగా బీపీ మండల అవార్డు ప్రకటించడం హర్షణీయమని అవార్డు గ్రహీత రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల సేవా దృక్పథంతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ బీపీ మండల్ మనవడు ఢిల్లీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ యాదవ రాజ్యాధికారి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ చిన్న శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి



**- సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ డిమాండ్**

**- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఎం నాయకులు**

**ఆలేరు, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మరియు ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన సాగిస్తూ, పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. ఆదానీ, అంబానీల ఆస్తులు వందల రెట్లు పెరుగుతున్న సమయంలో, దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగి ప్రజలు కడుపునిండా అన్నం తినలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 104వ స్థానానికి పడిపోయిందని గుర్తు చేశారు. గతంలో గ్యాస్ ధరలు పెరిగినప్పుడు ఉజ్వల యోజన లబ్ధిదారులకు భారం మోపకుండా ఉచితంగా గ్యాస్ అందించారని, కానీ ఈసారి ఆ పథకానికి చెందిన లబ్ధిదారులకు సైతం రూ.50 వడ్డింపుతో ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతోందన్నారు.గత 12 సంవత్సరాల్లో బీజేపీ ప్రభుత్వం చేసిన అప్పు, గత ప్రభుత్వాలన్నిటికన్నా పదిరెట్లు అధికమైందని, ఈ అప్పులు, పెరిగిన ధరల కారణంగా దేశ ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. పన్నులు పెరిగినా కొత్త ఉద్యోగాలు, పరిశ్రమల స్థాపన జరగలేదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే మోదీ ప్రభుత్వ అసలైన లక్ష్యమని ఆరోపించారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయని, వాటిని నియంత్రించాలంటే ఇంధన ధరలను తగ్గించాల్సిన అవసరం ఉందని ఎంఏ ఇక్బాల్ పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్, బొప్పిడి యాదగిరి, చెన్న రాజేష్, కాసుల నరేష్, మాదాని నవీన్, మోరీగాడి అశోక్, ఎండి మతిన్, ఎండి చెక్క, పరశురాములు, ఖలీల్, బర్ల సిద్ధులు, ఖడ్గం సుదర్శన్, సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**చౌటుప్పల్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల బ్రోచర్లను చౌటుప్పల్ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ శ్రీనివాస్ ప్రసాద్, కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శివాజీ మాట్లాడుతూ.. అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను సంబంధిత అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. అందుకు అనుగుణంగా ప్రజలందరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

**- పుల్లూరి సింహాద్రి జిల్లా అధ్యక్షులు**



**మునగాల ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి):-** రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ పేదలకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని ఈ నెల చివరివ రకు పొడిగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్. యు) జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, శని,అది సోమవారాలు సెలవులు కావడం, సైట్ ఓపెన్ కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని,అప్లై చేసిన దరఖాస్తులు సైతం సెలవు కావడంతో సమర్పించలేకపోయారన్నారు. అనేక రోజులుగా కులం ఆదాయ సర్టిఫికెట్ కొరకు సెలవులు కారణంగా ఈ పథకానికి అప్లై చేసుకోవ డం కష్టంగా ఉన్నది అన్నారు.దాని కోసం ఎదురు చూస్తున్న సైట్ మొరాయిం చటం సర్వర్ బిజీ వల్ల అతి కొద్ది మందికి మాత్రమే అవకాశం ప్రభు త్వం పునర ఆలోచన చేసి తేదిని పొడిగించాలన్నారు.ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలన్నారు.

# దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 13 (పజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఈదమ్మ దేవి, మదేలయ్య సీతాలు దేవి దేవాలయాల నిర్మాణ కమిటీని ఆదివారం రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ,గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్య ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా చేరాల ప్రకాష్,ఇబ్రహీంపట్నం రమేష్,అధ్యక్షునిగా చేరాల లింగయ్య,ఉపాధ్యక్షులు చేరాల భీమరాజు,రామచర్ల ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి సైదుగాని లింగస్వామి,సహాయ కార్యదర్శి చేరాల కిరణ్ కుమార్,చేరాల మహేందర్, కోశాధికారి గోరుగంటి నరసింహ,సభ్యులు రామచర్ల పెద్ద పాండు, సైదుగాని శ్రీకాంత్,చేరాల ప్రేమ్ కుమార్,గోరుగంటి సంజీవ,బండిరాల అశోక్,గోరుగంటి శివ,చేరాల నిఖిల్,చేరాల శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేరాల లింగస్వామి, సైదుగాని సత్యనారాయణ, గోరుగంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య కేర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం



**హాలియా,ఏప్రిల్13(ప్రజా జ్యోతి)** హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్ లో డాక్టర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెదడు వెన్నుముక నరాలకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిత్య కేర్,నల్గొండ నిమ్స్ హాస్పిటల్,వైద్య బృందం రోగులను ఉచితంగా పరీక్షలు చేశారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో డాక్టర్లు నులక రవీందర్ రెడ్డి, పాల్వాయి వెంకటరెడ్డి,పాశం రాజేష్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,యువ చందన్ ,రంగారావు,దిలీప్ కుమార్, విజయేందర్,సిబ్బంది చెన్ను వీరారెడ్డి,రిక్కల ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్

**- దరఖాస్తులను పరిశీలిస్తున్న ఈ డి శ్యాంసుందర్**



**ఆలేరు, ఏప్రిల్,13(ప్రజా జ్యోతి):** ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని ఈ రోజు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్ సందర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన సమీక్షించారు.దరఖాస్తులు స్వీకరించేందుకు ఈనెల 14వ తేదీ చివరి తేది కావడం వల్ల, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు. అర్హులైన యువత రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా మేలైన అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు సంధ్య, లావణ్యతో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వజ్రమ్మ కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ నివాళి

**- రుద్రమ్మ కు నివాళులర్పిస్తున్న అశోక్ గౌడ్**



**ఆలేరు, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు మండలం శాయిగూడెం గ్రామానికి చెందిన వారాల వజ్రమ్మ కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ నివాళులు అర్పించారు. ఆదివారం వజ్రమ్మ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వజ్రమ్మ స్వగ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాల అభివృద్ధికి చేసిన కృషి అనన్యసమానమని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్, ఆర్ఎస్ ఎస్ సీనియర్ నాయకులు బండిరాజుల శంకర్, జిల్లా సీనియర్ నాయకులు కమిటీకారి కృష్ణ, అచ్చన, బడుగు జాంగిర్, బైరి నర్సయ్య గౌడ్, సందీప్, శేషశత్వం అమరేందర్, ఆర్ఎస్ఎస్ నాయకులు కుండె మధు, బీమగాని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతర కృషి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య తెలిపారు.ఆదివారం టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సంఘ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం దశాబ్ద కాలంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం,ప్రభుత్వ పాఠశాలల లో మౌలిక వసతుల కల్పన కోసం నాణ్యమైన ,సమానమైన విద్య కోసం నిరంతరం కృషి చేసిందని తెలిపారు.దీర్ఘకా లికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ పదోన్నతు లను,బదిలీలను కల్పించడంలో నిరంతరం రాష్ట్ర ప్రభుత్వనికి ప్రాతి నిధ్యాలు,పోరాటాలు చేయడంలో కృషి చేసిందని తెలిపారు.రాబోయే కాలంలో నూతన పిఆర్సి సాధించడం లోనూ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డి ఏ లను,దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ ,సరెండర్ లీవ్, పెన్షనర్స్ బకాయిలు,మెడికల్ బిల్లుల బకాయిలను ఇప్పించుట లో కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్



రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య,జిల్లా కార్యదర్శిలు ధరావతు లాలు, డి శ్రీనివాసచారి, రాంపల్లి శ్రీను, చింత రెడ్డి వీరారెడ్డి, బండి పాపిరెడ్డి ,పులిచింతల కరుణకర్ రెడ్డి, ఏలే సీనయ్య,ఎం దయాకర్,బి రామ్ జి,మేక వంశీ ,ఎడ్ల గోపయ్య, కరుణాకర్,కడారి రాఘవులు ,ఎన్ సైదాతదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి):** కోదాడ,మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక పాఠశాల 25 సంవత్సరాల జ్ఞాపకాలు నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు కాపుగల్లు జడ్పిహెచ్ఎస్ లో 1999 2000 బ్యాచ్ 25 సంవత్సరాల తర్వాత తమ గత స్మృతులను నెమరు వేసుకునుటకు ఆదివారం గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు.ఎక్కడెక్కడో వివిధ రంగాలలో వివిధ హొదాలలో స్థిరపడిన విద్యార్థులంతా ఒక గ్రూపుగా ఏర్పడి తమ చదువుకున్న పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని అప్పటి తమకు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారి చేత మరల పాఠాలు బోధించుకున్నట్లు క్లాస్ రూమ్ లో చేసిన విద్యార్థులు మధురస్మృతులను గుర్తుచేసుకొని ఆనందించారు.తమను క్రమశిక్షణలో పెట్టడానికి తమ విద్యార్థులు దండించిన విధానాన్ని సమాజానికి సేవ చేసే విషయంలో వాళ్ళు ఇచ్చిన స్ఫూర్తిని ఇప్పటికీ నాయకుడిగా వివిధ హొదాలలో ఉన్న వ్యక్తులుగా వాటిని నెరవేరుస్తున్నట్లు గుర్తు చేసుకుంటూ సాగిన ఈ కార్యక్రమం కొన్ని సరదా ఆటలతో ఉత్సాహాన్ని నింపింది..అలాగే కార్యక్రమంలో విద్యార్థులంతా తమ ఉపాధ్యాయులను సత్కరించి పాదాభివందనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాచారి,వీరయ్య,సత్యం,మధుసూదన్ రావు,శ్రీనివాసరావు,సుబ్బారెడ్డి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమానస్పద మృతుల కేసు మిస్టరీ లో కీలక ఆధారం సేకరించిన పోలీసులు

**మృతురాలు రాజీ రాసిన సూసైడ్ చీటి స్వాధీనం**

**అన్నికోణాలలో దర్యాప్తు చేస్తున్నాం -వన్ టౌన్ సి ఐ**






**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం వెలుగు చూసిన అనుమానాస్పద మృతి కేసులో కీలక ఆధారం లభించినట్లు విశ్వసనీయ సమాచారం. మృతురాలు గుర్రం రాజేశ్వరి రాసినదిగా సూసైడ్ చీటి గదిలో లభించినట్లు తెలిసింది. హౌసింగ్ బోర్డ్ కాలనీలో అద్దె ఇంటిలో నివాసముం డే గుర్రం సీతారామిరెడ్డి భార్య రాజేశ్వరి(రాజీ) శనివారం ఉరి వేసుకుని మృతి చెందగా, చిన్న కుమార్తె వేదశ్రీ పక్క గదిలో గొంతు కోసివేయబడి మృతిచేంది వున్న సంఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరం కు చెందిన ఆగ్రో కెమికల్ ప్రోడక్ట్ లో జిల్లా సేల్స్ మేనేజర్ గా పనిచేసే సీతారాం రెడ్డి మేనకోడలు అయిన రాజేశ్వరిని వివాహం చేసుకోగా వారికి ఇద్దరు అమ్మాయిలు మధుశ్రీ, వేదసాయిశ్రీ లు. బిజినెస్ పనిమీద భర్త ఊరికి వెళ్ళిన సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోగా ఈ సంఘటనపై ఆదివారం మృతురాలి సోదరుడు దొండేటి బ్రహ్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వన్ టౌన్ పోలీసులు డీఎస్పీ ఆదేశాలతో ఆదివారం మరోసారి క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులకు మృతురాలు ఆత్మహత్య చేసుకున్న గదిలో రాజేశ్వరి రాసినట్లుగా ఉన్న చీటీ రాసి ఉందని అందులో 'మామయ్యా బై... వేరే పెళ్ళి చేసుకో.... అమ్మను, తాతయ్య ను జాగ్రత్త గా చూసుకో...'అని ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంపై వన్ టౌన్ సిఐ మోతిరామ్ ను వివరణ కోరగా చీటీ దొరికిన మాట వాస్తవమేనని, దానితోపాటు అన్ని కోణాలలో ముమ్మరంగా విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. కాగా తాను ఆత్మహత్య చేసుకునేందుకు సిద్దమైన రాజేశ్వరి చిన్నకూతురును వేదసాయి శ్రీ గొంతు కోసి హతమార్చి, ఆపై ఆత్మ హత్యకు పాల్పడిందా...? మరి చిన్న కూతురు దారుణ స్థితిలో మృతి చెంది ఉండటం కారణం ఇంకా మిస్టరీ నే. పెద్ద కూతురు ను వదిలేసి చిన్న కూతురుని హతమార్చడంలోని ఆంతర్యమేమిటి...? అనేది అంతుచిక్కని విషయం. ఈ సంఘటనతో దిగ్భ్రాంతికి గురైన పెద్ద కుమార్తె పొంతనలేని సమాధానాలు చెప్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోందని పోలీసులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో విచారణలో పూర్తి విషయాలు కొద్ది రోజుల్లో వెలుగులోకి రానున్నట్లు పోలీసులు వెల్లడిస్తున్నారు.



# ధాన్యం కొనమంటే.... దాడి చేశారు...!

**- న్యాయం చేయాలంటూ రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన**








**మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):** ధాన్యం కొనుగోలు చేయాలంటూ మిల్లుకి వెళ్తే... మిల్లు యాజమాన్యం దౌర్జన్యం చేసి దాడి చేశారని, సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు రైతులపైనే దాడి చేయడంతో శివనేని నాగరాజు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో ఐసీయూలో ఉండే పరిస్థితి ఉందని దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితుడు నాగరాజు భార్య లావణ్య, సోదరుడు సైదులు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం భాదలాపురం శివారులోని సూర్య తేజ రైస్ మిల్లు లో తమ బంధువుల ధాన్యం విక్రయించేందుకు శనివారం శివనేని నాగరాజు, సైదులు మరికొంతమంది రైతులు మిల్లు వద్దకు వెళ్లగా మీ దాన్యం కొనమంటూ తెలిపారని ఎందుకు కొనరు అని అడిగినందుకు మిల్లు యజమానులు రంగనాథ్,విజయసాయిరెడ్డి, మిల్లు గుమస్తాలు, అందులో పని చేసేవారు మూకుమ్మడిగా ఎగబడి దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న రూరల్ పోలీసులు తాము చెప్పేది వినకుండా తమను నిర్బంధించే ప్రయత్నం తోపాటు దాడి చేయడంతో శివనేని నాగరాజు గాయాలతో తీవ్ర అస్వస్థకు గురి అయ్యాడని తెలిపారు. గమనించిన బంధువులు హుటాహుటి న అతన్ని మిర్యాలగూడ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూ లో చికిత్స అందిస్తున్నట్లు బాధిత బంధువులు తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని తమకు న్యాయం చేయాలంటూ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. గేటు ఎదుట బైటయించి నినాదాలు చేయడం తో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న రూరల్, వన్ టౌన్ సిఐలు పి ఎన్ డి ప్రసాద్, మోతిరామ్ లు ఆందోళనకారులతో మాట్లాడి సి సి పుటేజీ పరిశీలించి, పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ప్రమాదకరంగా విధ్యుత్ నియంత్రిక

**- గ్రామస్తలు పంచాయితీ సెక్రెటరీ కి, ఎం పి డి ఓ కి విన్నవించిన ఫలితం సూన్యం**



**పాలక వీడు, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి):**సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బెట్టే తండా గ్రామపంచాయతీ పరిధిలోని పాడియా తండ గ్రామంలో గ్రామ పంచాయితీ విద్యుత్ నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. చుట్టూ చెట్లు అల్లుకొని విద్యుత్ తీగలు కాలుతూ ఉన్నాయి. ఈ నియంత్రిక వద్ద రెండు కోతులు విద్యుత్ చనిపోవడం జరిగింది. ఈ విషయం గురించి గ్రామస్తులు పంచాయతీ సెక్రెటరీ కి, ఎంపీడీవో తెలియపరచడం జరిగింది. ప్రస్తుతం ఎండాకాలం లో పశు వులను వదిలేయడం జరుగుతుంది. ఈ యొక్క వైద్యుత్ నియంత్రిక కు పశువులు తగిలి చనిపోయే ప్రమాదం కూడా ఉంది. అందువలన అధికారులు తక్షణమే స్పందించి విధ్యుత్ నియంత్రిక కు మరమ్మత్తు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కోదాడకు జిల్లా కోర్టు మంజూరుకు కృషి చేయాలి

**- కోదాడ నూతన కోర్టు భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయించాలి**

**- బార్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలి... అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు**



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి):** కోదాడకు జిల్లా కోర్టు మంజూరు కు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి కృషి చేయాలని కోదాడ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం కోదాడ బార్ అసోసియేషన్ కు నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి కి పుష్పగుచ్చాలు అందజేసి అభినందిస్తూ మాట్లాడారు. కోదాడలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కోర్టు నూతన భవనం త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. కోదాడ బార్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించి ఆదర్శ బార్ అసోసియేషన్ గా నిలిపేందుకు అధ్యక్ష నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆయన కోరారు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**ముఖ్యఅతిథి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నిలకంటి సత్యం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**







**చండూరు ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** చండూరు వ్యవసాయ మార్కెట్లో నూతన కమిటీ అభినందనలు తెలియపరుస్తూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో ఆరు నెలలు ఆలోచించవలసి వచ్చింది. చాలామంది పదవి ఆశించి నాపై అలిగిన వారు ఉన్నారు 1999 నుండి కోమటిరెడ్డి బ్రదర్స్ వెన్నటి ఉన్నాడు దోటి నారాయణ నన్ను నమ్ముకున్న నాయకులకు అన్యాయం జరగకుండా చూస్తాను కొన్ని సందర్భంలో అందరినీ సంతూర్త పరచలేం అర్థం చేసుకోవాలి అంటూ దేశానికి అన్నం పెట్టేది రైతే నేను ఓడిన గెలిచిన మునుగోడు కోసమే పదవి ఈ పదవి మీరు ఇచ్చింది మీకోసమే 24 గంటలు పని చేస్తాను పార్లమెంటు సభ్యులుగా గెలిపించడానికి చాలా కష్టపడి అధిక మెజార్టీతో గెలిచిన ఘనత మనది . తలకిందులుగా తపస్సు చేసిన మునుగోడులో ఎమ్మెల్యేగా కూసుకుంట్ల గెలవడు డీజిల్ బొక్క తప్ప అభివృద్ధి కాలే మునుగోడు నుంచి ఎమ్మెల్యే పోటీ చేసింది మునుగోడు అభివృద్ధి కోసమే నాకు బాధ అనిపిస్తుంది మంత్రివర్గ విస్తరణ విషయంలో సోషల్ మీడియాలో పదేపదే చర్చ వస్తుంది 16 నెలలుగా మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి మీరు మాట ఇచ్చినది వాస్తవం ప్రజల కోసం పనిచేసే వ్యక్తుల పదవులు ఇస్తే ప్రజలకు మంచి జరుగుతుంది 16 నెలలుగా మంత్రివర్గ విస్తరణ జరగలేదు మంత్రి పదవి ఇచ్చే సమయంలో జానారెడ్డి లెటర్ పెట్టడంతో మళ్లీ మొదటకు వచ్చింది ఇన్ని రోజులు ఆగాను ఇక నేను కూడా పదవి అడగడం మొదలు పెడతాను ఈ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి పదవి కావాలి నాకు అర్హత లేదా ఖమ్మం 9 మంది గెలిస్తే ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చినప్పుడు నల్లగొండలో 11 మంది గెలిచినప్పుడు ఎందుకు ఇవ్వరు.

**బరాబర్ మంత్రి పదవి ఇవ్వాల్సిందే**

పార్టీ కోసం ప్రజల కోసం పోరాడే వారికి మాత్రమే పదవులు ఇవ్వాలి అధిష్టానం దృష్టిలో నేను ఉన్న దాని కోసం ఢిల్లీకి వెళ్లి నేను భైరవులు చేయను ఒడ్డు దాటాక ఒక మాట దాటాక ఒక మాట మాట్లాడుతున్నారు దీనిలో అధిష్టానం తప్పులేదు కేవలం జిల్లా నాయకులే నా మంత్రి పదవి రాకుండా చేస్తున్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర పోతుంది.

**నెల్లికంటి సత్యం కామెంట్స్.....**

నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి అభినందనలు కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు ఈ పాలక వర్గంలో ఉండటం సంతోషం శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తనకు తోడుగా వుండి మాట నిలబెట్టుకున్నారు.రాబోయే రోజుల్లో కూడా కలిసి కట్టుగా వుండాలి,అనేక సంవత్సరాలనుండి ఫ్లోరైడ్ తో బాధ పడ్తున్నాం.మన ప్రాజెక్ట్ లు పూర్తి కాలేదు మన ప్రాంతానికి డిండి ఎత్తిపోతల నీళ్ళే ఆధారంఈ ప్రాంత సాగు నీరు కోసం ఇద్దరం కలిసి ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా చెబుతున్నడిండి ప్రాజెక్ట్ పూర్తి అయితే మనకు లక్ష యాభై వేలఎకరాలకు నీళ్లు వస్తాయి.డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యాశామలం చేయడానికి కలిసి పని చేద్దా.

# రఘుమా రెడ్డికి అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీలో ఎక్స్ అఫీషియో డైరెక్టర్ గా వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ఎన్నిక కావడంతో వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, కొంపెల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ,టేకుల అంజిరెడ్డి,ఏనుగు పద్మా రెడ్డి, కాటం సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంతటి రాజు వట్టిపెల్లి మల్లేష్ అంశాల శ్రవణ్ కుమార్ గోలి నరేష్ బైకానీ స్వామి తదితరులు పాల్గొన్నారు

## 22వ వార్డు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి కి ఘన సన్మానం

### - న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి):** కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డికి ఆదివారం పట్టణంలోని 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా కలిసి అభినందనలు తెలుపుతూ గజమాలతో ఘనంగా సన్మానించారు. లక్ష్మీనారాయణ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తిపాక జనార్ధన్, చంద్రశేఖర్ రెడ్డి, భాగం కోటయ్య, తిప్పని పురుషోత్తం, గోపిరెడ్డి, వీరబాబు, వెంకట్రావు, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఆత్మరక్షణకు దోహదం : మాజీ ఎమ్మెల్యే



**హాలియా,ఏప్రిల్13(ప్రజా జ్యోతి)** కరాటే శిక్షణతో జ్ఞానం,దృఢత్వం తో పాటు ఆత్మరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. హాలియా పట్టణంలో ఆదివారం విక్టరీ ఫోటో ఖాన్ కరాటే అకాడమీ వేసవి కాల క్యాంపు ప్రారంభోత్సవం చేసి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలో చదువుతోపాటు ఆత్మరక్షణకు శరీర దృఢత్వానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుంధని అన్నారు. అనంతరం విద్యార్థులకు శిక్షణ పొందే విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో మాస్టర్ కందుల రమేష్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఉర్లగోండ వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు,బొమ్మిశెట్టి ఆంజనేయులు,సైదాచారి,జానకి రాములు,మహేష్,పిల్లి నాగరాజు, భాష,మేకల శంకర్,బొమ్ము శివ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ

**నాంపల్లి, ఏప్రిల్, 13(ప్రజా జ్యోతి):**మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మశెట్టిశ్రీనివాస్, ఎన్నికల అధికారి నల్లగొండ శ్రీనివాస్, పర్యవేక్షకులు కిరణ్ ,సోమ చంద్రశేఖర్ల సమక్షంలో జరిగిన ఎన్నికలలో దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాచేపల్లి నరసింహ మాట్లాడుతూ సంఘ పటిష్టత కోసం పాటుపడతామని, పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని పథకాలను వర్తింప చేస్తామన్నారు.ఈ సందర్భంగా దాచేపల్లి నరసింహులు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గౌరు కేశవులు, గౌరు కిరణ్ కుమార్,ఎల్లా వెంకటేశ్వర్లు, సోమ శ్రవణ్ కుమార్ ,బండారు లక్ష్మయ్య , వీరమల్ల నరసింహ, వీరమల్ల యాదయ్య, అలంపల్లి మురళి గౌరు లలితయ్య, మంచుకొండ సత్తయ్య, మంచుకొండ శ్రీనివాసులు, వీరమల్ల శ్రీనివాస్ కామిశెట్టి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిట్యాల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సిపిఎం లో చేరడం జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,మాజీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను లు మేడి మనోజ్ కు సిపిఎం కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడుతూ నికరమైనా పోరాటాలు నిర్వహిస్తుందాన్నరు, వెలిమినేడు గ్రామంలో సిపిఎం పార్టీకి చరిత్ర ఉందన్నారు, ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించి స్థానిక ప్రజాప్రతినిధులుగా ప్రజ శ్రేయస్సు కోరి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారు. సిపిఎం సిద్ధాంతాలు నచ్చి నిజాయితీ గా ఉండే వారు సిపిఎం పార్టీ లోకి ఆహ్వానిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మాజీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, 1వ శాఖ కార్యదర్శి అరూరి దుర్గయ్య, 3వ శాఖ కార్యదర్శి సురకంటి మోహన్ రెడ్డి,సహాయ కార్యదర్శి




ఆడెపు రమేష్,దేశబోయిన నర్సింహా మామిడి రాములు, అరూరి శంబయ్య, దేశబోయిన లింగస్వామి,చిర్రగొని లింగయ్య, ఎరుకొండ బసవయ్య, గోలి సాయి కిరణ్, సైదులు,గడ్డం నర్సిరెడ్డి, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):**సూర్యాపేట 24 వ వార్డు సీతారాంపురం లో ఆదివారం నాడు ఉదయం ఖమ్మం కు చెందిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధితో భాదపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో స్థానిక యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రవిందర్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంగా తలసీమియా వ్యాధిగ్రస్తులైన చిన్నారుల కోసం రక్తదానం శిబిరాలు నిర్వహించి చిన్నారులకు కావలసిన రక్తం అందిస్తున్నామని,అలాగే వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన మందులను దాతల సహకారంతో అందజేస్తున్నామని చెప్పారు.సూర్యాపేట జిల్లా లో దాదాపుగా 25 మంది చిన్నారులకు తమ సంస్థ ద్వారా సహకారం అందిస్తున్నామని వారు తెలిపారు .సూర్యాపేట 24 వ వార్డు సీతారాంపురంకు చెందిన సఫియా అనే 13 ఏళ్ల అమ్మాయి తలసీమియా వ్యాధితో బాధపడుతుంది ఆమె తల్లిదండ్రులు మీడియా తో మాట్లాడుతూ ప్రతి నెల రెండు సార్లు తమ పాపకు 250 ఎం ఎల్ %ూదీంజవ% గ్రూప్ రక్తం ఎక్కించాలని,ఖమ్మం కు చెందిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహాయంతో రక్తం ఎక్కిస్తున్నామని చెప్పారు.మంచి మనసున్న దాతలు మాకు సహకరించగలరని,రక్తదానం చేసి ఇటువంటి చిన్నారులకు ప్రాణదానం చేయాలని చిన్నారి సఫియాకు అండగా నిలవాలని పాప తల్లిదండ్రులు రఫి సుల్తానాలు మీడియా కు తెలిపారు.తాము ప్రతి నెల ఖమ్మం వెళ్లి పాపకు రక్తం ఎక్కిస్తామని,సూర్యాపేట జిల్లా లో దాతలు తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.స్థానికంగా చిన్నారి సఫియాకు అండగా నిలవాలనుకునే దాతలు వారి ఫోన్ నంబర్లు 7569885808,6281450558 ను సంప్రదించి మీ వంతు సహాయం అందజేసి ఒక చిన్నారి ప్రాణం నిలబెట్టగలరు.

# కోతకు గురైన ముదిమాణిక్యం మేజర్ కాల్వ కట్ట





**నిడమనూరు, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులోని ముదిమాణిక్యం మేజర్ కాలువకు మొదట (తుము) కుడివైపున కోతకు గురైంది. ప్రస్తుతం కాలువకు తక్కువ మొత్తంలో నీరు వెళ్లడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.మేజర్ కాలవకు అధిక మొత్తంలో నీరు విడుదల చేస్తే ప్రమాదం పొంచి ఉన్నదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముదిమాణిక్యం మేజర్ కాలువకు సంబంధించిన లస్కర్ లు,మేజర్ కాల్వ పరిధిలోని ఏఈ,జేఈలు మొద్దు నిద్రలో ఉన్నట్లుగా స్థానిక రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు మేజర్ కాలువ పరిధిలో ఉన్న జేఈ ,ఏఈలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ వెంట ముదిమాణిక్యం మేజర్ కాల్వకు తూము వద్ద కాల్వకట్ట కోతకు గురి అయ్యే ప్రమాదం పొంచి ఉందని రైతులు పలుమార్లు ఎన్నెస్పీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ముదిమాణిక్యం మేజర్ కాల్వ పరిధిలోని నారమ్మగూడెం,తుమ్మడం ,వల్లభాపురం,నేతాపురం,మేగ్యాతండా ,ముదిమాణిక్యం ,అడవిదేవులపల్లి పలు గ్రామాల్లో రైతులతో పాటు ఈ మేజర్ కాలువ చివరి భూములకు సంబంధించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ముదిమాణిక్యం మేజర్ కాల్వ పరిధిలో ప్రస్తుతం పంటలు కోత దశలో ఉండడంతో రైతులకు సాగునీటి అవసరం లేకపోవడంతో మేజర్ కాలువ వైపు ఎన్నెఎస్పీ అధికారులు కన్నెత్తి చూసి పట్టించుకునే నాథుడే కరువైయ్యారు .ఇదిలా ఉంటే ఈ మేజర్ కాలువ పరిధిలో రైతులు వేల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు. వచ్చే వానకాలం సీజన్లో రైతులు పంటలు సాగు చేసుకోవాలంటే ముదిమాణిక్యం మేజర్ కాల్వకు మొదట ఉన్న తూము కోతకు గురైన స్థలాన్ని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ముదిమాణిక్యం మేజర్ కాల్వ పరిధిలోని రైతులు అధికారులను కోరుతున్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన ఎంపీటీసీ వెంకటరమణ

**గరిడేపల్లి,ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ-2 మేళ్లచెరువు వెంకటరమణ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి,అధికార ప్రతినిధి రామ్ సైదులు,రామచంద్రాపురం మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్,నియోజకవర్గ యూత్ నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్,తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

